
# శభాష్ ఎమ్మెల్యే సుజనా చౌదరి


**విజయవాడ పశ్చిమ, జూలై 24 (మనం న్యూస్):** జోరు వానలోనూ ఎమ్మెల్యే సుజనా చౌదరి సేవలు ఆగడం లేదు. క్యాన్సర్ బాధితునికి అత్యవసర చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం అందజేయాలని ఆదేశాలు ఇచ్చారు. కూటమి నేతలు, సుజనా మిత్రా సిబ్బందితో కలిసి రు.10 వేల రూపాయలను ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది అందించారు. ఎమ్మెల్యే క్యాన్సర్ బాధితుడి కుటుంబ సభ్యులు సుజనాకు కృతజ్ఞతలు తెలిపారు.



# మనం





కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

శుక్రవారం | 25 | జూలై | 2025 | పేజీలు: 5




# దేశ భవిష్యత్తు విద్యార్థులే

వివరాలు మెయిన్‌లో...

- పోషకాహార భద్రతను జాగ్రత్తంగా చూసుకోవాలి
- 2024లో వ్యవసాయ రంగం దేశ జిడిపికి సుమారు 16 శాతం వరకు దోహదపడింది
- సంవత్సరానికి 4 శాతం వ్యవసాయ వృద్ధి రేటు అవసరం
- మార్కెట్ డిమాండ్‌ను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలి
- ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ 57వ స్నాతకోత్సవంలో గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్

-హనుమాన్ జంక్షన్, మనం న్యూస్







4 లో

-మచిలీపట్నం, మనం న్యూస్

## సూపర్ పాలన కార్యక్రమంలో

# పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర

## లక్ష్యాల సాధనకు బంగారు బాటలు

# వేసుకోండి

- నాణ్యమైన విద్యతో పాటు సరైన నడవడికా ముఖ్యమే
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్. జి.లక్ష్మీశ



3 లో

- విజయవాడ తూర్పు, మనం న్యూస్

# కూటమి పాలనలో పేదల ప్రజల జీవితాల్లో వెలుగులు



**ఉయ్యూరు, జులై 24 (మనం న్యూస్):** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఉయ్యూరు పట్టణ పార్టీ అధ్యక్షులు జంపాన గుర్నాధరావు గారి ఆధ్వర్యంలో ఉయ్యూరు మున్సిపాలిటీ పరిధిలో పంతొమ్మిదవ వార్డు లో మాజీ ఎమ్మెల్సీ వై వి బి రాజేంద్ర ప్రసాద్ గారు పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని,కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు సాధించిన ప్రగతిని వివరించారు. సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ జగన్ ఎన్ని కుతంత్రాలు చేసినారాష్ట్రంలో అభివృద్ధిని ఆపలేరని, చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ అసమర్ధ, అరాచక,అవినీతి పాలనకు ప్రజలు భీతి చెందారన్నారు. జగన్ పాలన నచ్చకే ప్రజలు వైసీపీని 11 సీట్లే కే పరిమితం చేశారని అయినా బుద్ధి రాలేదని మండిపడ్డారు. చంద్రబాబు పాలనానుభవంతో రాష్ట్రానికిరూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, రానున్న మూడేళ్లలో 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్ర గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్, డీఎస్సీ, త్వరలో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం అమలు చేస్తున్నామన్నారు. జగన్ హయాంలో రాష్ట్రం ఆర్థిక పతనానికి గురైందనీఅన్నారు. ఇలాంటి వైసీపీ మళ్ళీ వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందదని ప్రజలే చెబుతున్నారని అన్నారు. అనంతరం దివంగత మాజీ ఎంపీటీసీ ఓ్కా రఫీ గారి జయంతి సందర్భంగా స్తానిక ఓ్కా మైక్ సెంటర్ లో నివాళులు అర్పించి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ వల్లభనేని సత్యన్నారా యణ,మాజీ చైర్మెన్ పూలా,కుద్దుస్ కఅఇఖి చైర్మెన్ కూనపరెడ్డి వాసు, హాస్పిటల్ చైర్మెన్ జయదేవ్, శివాలయం చైర్మెన్ కుటుంబరావు, జంపన శ్రీనివాస్, సయ్యద్ అజ్మతుల్లా, రాజులపాటి ఫణి,జూ.ఇ: ఇర్ఫాన్ ఆషా,పల్యాల శ్రీను,బూరెల నరేష్,చిరంజీవి, చలపాటి శ్రీను, సురేష్, వడుపు కార్తీక్,సాంబశివరావు,గణేష్,రత్నం బుజ్జి,నజీర్,అయ్యా,భాగ్యరాజు,అప్పల నాయుడు, మీసాల అప్పల నాయుడు,చంటి,చిట్టిమోతు సుబ్బారావు, అల్ రియాజ్,రహీం బెగ్,పటమట వెంకటేశ్వరావు,సలీం,ఆసిఫ్,తిరుపతిరావు, గఫార్,చింతయ్యా, నరసింహారావు,సుజిత్ ,సిద్దు,చింతయ్యా, బాషా,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వార్డుల కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# దుర్గ గుడిలో ముగిసిన ఆషాడం సారె సమర్పణ ఉత్సవాలు



**విజయవాడ పశ్చిమ, జూలై 24 (మనం న్యూస్):** విశ్వావసు నామ సంవత్సర ఆషాడ శుద్ధ పాడ్యమి నుండి ఆషాడ అమావాస్య వరకు అనగా గత నెల 26 నుండి ఈ నెల 24 గురువారం వరకు నెల రోజుల పాటు వివిధ దేవాలయాలు, ధార్మిక సంస్థలు, భక్త సమాజముల వారు అమ్మవారికి ఆషాడం సారె సమర్పించారు. గురువారం నాటితో ఆషాఢ మాస సారె సమర్పణ ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం 8 గంటలకు వైదిక సిబ్బంది తరపున స్థానాచార్య, ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు, ముఖ్య అర్చకలు, పరిచారకులు, వైదిక సిబ్బంది, వేదపండితులు, అర్చక సిబ్బంది కనకదుర్గమ్మ కు సారె సమర్పించారు. సారెతో పాటు అమ్మవారికి కానుకగా 40 గ్రాముల బంగారు హారాన్ని కార్యనిర్వహణధికారివారి వి.కె.శీనా నాయక్ కు గురువారంనాడు అందజేశారు. చివరి రోజు కనులు విందుగా వేద మంత్రాల నడుమ ఘనంగా ఆషాఢ సారె ముగింపు పలికారు.

# ఎమ్మెల్యే సుజనా చౌదరి ఔదార్యం, అనారోగ్య బాధితురాలికి ఆర్థిక సాయం



**విజయవాడ పశ్చిమ, జూలై 24 (మనం న్యూస్):** పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి అదే శాలతో సింగ్ నగర్ ప్రాంతానికి చెందిన శారద ( 55) కు రూ 5000 వేలను సాయం అందించారు.షుగర్ వ్యాధితో తీవ్ర అనారోగ్యానికి గురై ఇబ్బంది పడుతున్న శారదకు మందుల నిమిత్తం సాయం అందించాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ ఎమ్మెల్యే సుజనా దృష్టికి తీసుకెళ్లారు.. సుజనా చౌదరి ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ తో కలిసి రూ 5000 వేలను సాయం అందించారు.. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు పులి చేరి రమేష్, అవ్వారు బుల్లబ్బాయి, పచ్చి పులుసు శివప్రసాద్,యలకల అనిల్, తమ్మిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.


# జనసేన నేత బొమ్ము రాంబాబును పరామర్శించిన ప్రత్తిపాటి శ్రీధర్



**విజయవాడ పశ్చిమ, జూలై 24 (మనం న్యూస్):** ఇటీవల అనారోగ్యానికి గురై ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 45వ డివిజన్ జనసేన అధ్యక్షులు బొమ్ము గోవింద లక్ష్మి భర్త బొమ్ము రాంబాబును పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పరామర్శించారు.. ఆయన ఆరోగ్య పరిస్థితిని యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.. బొమ్ము రాంబాబు త్వరితగతిన కోలుకోవాలని ప్రత్తిపాటి శ్రీధర్ ఆకాంక్షించారు.

# బాధిత కుటుంబ సభ్యులకు ఎల్.ఓ.సి అందజేసిన ఎమ్మెల్యే

**విజయవాడ రూరల్, జూలై 23, మనం న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామానికి చెందిన బోగ్యం స్వర కుమార్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి శస్త్రచికిత్సల నిమిత్తం రూ.3,40,000/- లు ఇటీవల లెటర్ ఆఫ్ క్రెడిట్ రూపంలో మంజూరయ్యాయి. సంబంధించిన ఎల్.ఓ.సిని గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు గురువారం స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి ఏ.ఎం.సి చైర్మన్ నర్రా వాసు , స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఆదర్శనీయులు కాటన్ దొర, గుర్రం జాషువా



**అవనిగడ్డ, జూలై 24 (మనం న్యూస్):** నేటి తరానికి ఆదర్శనీయులు కాటన్ దొర, గుర్రం జాషువా అని గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు అన్నారు. గురువారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కార్యాలయంలో గాంధీ క్షేత్రం ఆధ్వర్యంలో సర్ ఆర్థర్ కాటన్ దొర వర్ధంతి, మహాకవి గుర్రం జాషువా వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కాటన్, జాషువా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మత్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాటన్ దొర సాగునీటి ఇంజినీరుగా లక్షలాది ఎకరాలు సుభిక్షం చేస్తే, గుర్రం జాషువా సమాజాన్ని చైతన్యపరిచే రచనలు చేశారన్నారు. కార్యక్రమంలో డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, గాంధీ క్షేత్రం సభ్యులు యలవర్తి నాగ మునేశ్వరరావు (చిన్న), కొండవీటి పాండురంగారావు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సే నా తక్షణ కర్తవ్యం

- ఎమ్మెల్యే బోడె ప్రసాద్



**పెనమలూరు, జులై 24 (మనం న్యూస్):** కానూరు ప్రధాన రహదారి ఆక్రమించబడిన డ్రైనేజీల కారణంగా వర్షపు నీరు నిలబడి ప్రయాణికులకు అసౌకర్యం కల్పిస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తానే రంగంలోకి దిగి రహదారిని బాగు చేయించారు. ఎప్పుడైతే కానూరు ప్రధాన రహదారి వర్షాల కారణంగా ప్రయాణికుల రాకపోకలకి అసౌకర్యంగా ఉందని తెలిసిందో హుటాహుటిన ఎమర్జెన్సీ నేపథ్యంలో రోడ్డు పనులు మొదలు పెట్టామని అర్ధరాత్రి 12 గంటల వరకు ఉండి రహదారి పనులు చేయించామని మళ్లీ ఉదయం కూడా రోడ్డు పరిస్థితి తనిఖీ చేయడం జరిగిందని పెనమలూరు శాసన సభ్యులు బోడె ప్రసాద్ పేర్కొన్నారు. ఉద్దేశపూర్వక విమర్శలు ఎవరు ఎన్ని చేసినా ప్రజల కష్టం ఎక్కడ ఉంటే తాను అక్కడ ఉంటానని ప్రజా సమస్యలపై పోరాడడమే తన తక్షణ కర్తవ్యం అని బోడె ప్రసాద్ హామీ ఇచ్చారు.

# నగర పరిధిలో గల మరుగుదొడ్లను భారతదేశంలోనే ఉత్తమ మరుగుదొడ్లుగా చెయ్యండి

- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాలు



**విజయవాడ సెంట్రల్, జూలై 24 (మనం న్యూస్):** నగర పరిధిలో గల మరుగుదొడ్లను భారతదేశంలోనే ఉత్తమ మరుగుదొడ్లుగా చెయ్యాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. గురువారం ఉదయం తన పర్యాటన లో భాగంగా ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం వాటర్ ట్యాంక్ రోడ్, సాంబమూర్తి రోడ్, గవర్నర్పేట సి కె రెడ్డి రోడ్, అజిత్ సింగ్ నగర్ ఎక్సెల్ ప్లాంట్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల మరుగుదొడ్లన్నీ భారతదేశంలోనే ఉత్తమ మరుగుదొడ్లుగా తీర్చిదిద్దాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఇప్పటికే నగరంలో ఉన్న 70 మరుగుదొడ్లను వాటికి చేయాల్సిన మరమ్మతులు ప్రజలకు కావాల్సిన అవసరాలకు తగ్గట్టుగా ఇంజనీరింగ్ సిబ్బంది ప్రణాళికను సిద్ధం చేయగా వాటిని త్వరగా అమలుపరిచి నగర పరిధిలోగల మరుగుదొడ్లను ఉత్తమ మరుగుదొడ్లుగా ఉంచాలని అన్నారు. నగరంలో ఇంజనీరింగ్ అధికారులందరూ ప్రతి రోడ్డులో పర్యటించి నగరంలో ఉన్న 1640 గుంతలను పుడ్చినప్పటికీ కొత్త గుంతలు ఏమైనా ఏర్పడినాయా లేవా అని ఎప్పటికప్పుడు పరిశీలించి కొత్తగా ఏర్పడిన గుంతలను కూడా పూడ్చి గుంతలు లేని నగరంగా విజయవాడ ను ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కమిషనర్ రోడ్డుపైనున్న పాత సామాన్లు, కార్లను ఉంచకుండా రోడ్డు సుందరీకరణలో భాగంగా వాటిని తీసివేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. బ్రిడ్జిల పైన ఉన్న మెష్లపై పిచ్చి మొక్కలు మొలవకుండా ప్రజారోగ్యం, ఉద్యానవన శాఖలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలని ఆదేశించారు. నగరంలో ఉన్న మార్కెట్లు, రైతు బజార్లలో నుండి వచ్చే వ్యర్థాలపై సంపూర్ణ నివేదికను సమర్పించాలని చీఫ్ సిటీ ప్లానర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్, ఎస్టేట్ ఆఫీసర్లు సమన్వయంతో వ్యర్థాల నిర్వహణపై ఒక నివేదికను సమర్పించాలని ఆదేశించారు. వర్షాకాలం దృశ్య దోమలు పెరగకుండా ఉండేందుకు వార్డ్ వారీగా వార్డులో ఉన్న జనాభా ప్రాతిపదికన వార్డ్ సైజు ప్రకారం మలేరియా సిబ్బంది మరియు యాంటీ మలేరియల్ ఆక్టివిటీస్ నిర్వహించాలని చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. వ్యర్థాల సేకరణలో డోర్ టు డోర్ కలెక్షన్ ఎలా జరుగుతుందో, అలాగే యాంటీ లార్వే ఆక్టివిటీస్ జరగాలని అన్నారు. తదుపరి అజిత్ సింగ్ నగర్ లో గల గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషను పరిశీలించి చెత్త తరలింపునకు మరికొన్ని వాహనాలు పెట్టి గార్బేస్ ట్రాన్స్ఫర్ స్టేషన్లో పేరుకుపోయిన వ్యర్థాలను జిందాల్ కు పంపించే ఏర్పాట్లు అధికారులు త్వరగా చేయాలని ఆదేశించారు. తదుపరి సింగ్ నగర్ లో గల అన్న క్యాంటీన్ ను పరిశీలించి అన్న క్యాంటీన్ లో పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి, వాడుక నీటి సరఫరా జరుగుతుండాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నోడల్ ఆఫీసర్లు అన్న క్యాంటీన్ ప్రతిరోజు పరిశీలించాలని కమిషనర్ ఆదేశించారు.

# లక్ష్యాల సాధనకు బంగారు బాటలు వేసుకోండి

- నాణ్యమైన విద్యతో పాటు సరైన నడవడికా ముఖ్యమే
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్. జి.లక్ష్మీశ



**విజయవాడ తూర్పు , జూలై 24 (మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం పరంగా మెరుగైన మార్పులు చేయడంతో ప్రవేశాలు పెరిగాయని, వీటిని సద్వినియోగం చేసుకొని కెరీర్ పరంగా నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు బంగారు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విద్యార్థులకు సూచించారు. విజయవాడ కృష్ణలంకలోని అమరజీవి పొట్టి శ్రీరాములు నగరపాలక సంస్థ ఉన్నతపాఠశాలను కలెక్టర్ లక్ష్మీశ గురువారం మధ్యాహ్న భోజన సమయంలో ఆకస్మిక తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఆహారాన్ని అందిస్తున్నారా.. లేదా? ఆహారం నాణ్యత ఎలా ఎంది? వంటి విషయాలను పరిశీలించారు. చిన్నారులతో మాట్లాడి భోజనం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 370 మంది విద్యార్థులుండగా అందరూ పాఠశాలలోనే మధ్యాహ్న భోజనం చేస్తున్నట్లు తెలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. సన్నబియ్యంతో పోషక విలువలతో కూడిన భోజనం చాలా బాగుంటుందోని, తామంతా ఇక్కడే తింటున్నామని చిన్నారులు చెప్పారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ కెరీర్ పరంగా నిర్దేశించుకున్న లక్ష్యాలు ఏమిటో అడిగి తెలుసుకున్నారు. బాగా చదవడంతో పాటు సరైన ప్రవర్తన కూడా ముఖ్యమని.. ఇవి రెండూ ఉన్నప్పుడే జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి అవకాశముంటుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పాఠశాల వ్యవస్థ బాగా మెరుగుపడిందని.. పిల్లలు, తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరిగిందన్నారు. చిన్నారులను అన్ని విధాలా సరైన దారిలో నడిపించే లక్ష్యంతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మెగా పీటీఎం నిర్వహించిందని.. ఇందులో భాగంగా నిర్వహించిన గ్రీన్ పాస్పోర్ట్, తల్లికి వందనం వంటి వినూత్న కార్యక్రమాలు కూడా విజయవంతమయ్యాయన్నారు. చిన్నప్పటి నుంచే విలువలు పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు సరైన దిశగా వెళ్లేలా ప్రోత్సహించడం జరుగుతోందని.. మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, సైబర్ నేరాలుపైనా అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో కెరీర్ కౌన్సెలింగ్ తరగతులు నిర్వహించేందుకు చొరవ తీసుకోవడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ వెంట పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం.నరసింహాచార్యులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# నిత్యావసరాల ధరలపై పటిష్ట పర్యవేక్షణ కీలకం



- జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ

**విజయవాడ సెంట్రల్, జూలై 24 (మనం న్యూస్):** వినియోగదారుల ప్రయోజనాలకు భరోసా కల్పించేలా నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలపై పటిష్ట పర్యవేక్షణ అవసరమని, బ్లాక్ మార్కెట్ వంటి చర్యలకు పాల్పడకుండా గట్టి నిఘా ఉంచాలని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ అధికారులను ఆదేశించారు. నగరంలోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్లో గురువారం జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ అధ్యక్షతన జిల్లాస్థాయి ధరల పర్యవేక్షణ, నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. పౌర సరఫరాలు, మార్కెటింగ్, వ్యవసాయం, ఉద్యాన తదితర శాఖల అధికారులతో పాటు వ్యాపార, వాణిజ్య సంఘాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కూరగాయల ధరల్లో వ్యత్యాసాలు, నగరంలోని 2 హోల్సేల్ కూరగాయల మార్కెట్, కాళేశ్వరరావు రిటైల్ మార్కెట్ల పరిస్థితులకు అనుగుణంగా విజయవాడ రైతుబజార్లలో నిర్ణయించిన ధరలు, బియ్యం, కందిపప్పు, పామాయిల్ తదితర నిత్యావసర సరుకుల ధరల్లో మార్పుల పై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సామాన్య ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిత్యావసర, వ్యవసాయ, ఇతర వస్తువుల ఉత్పత్తి ధోరణులు, ప్రస్తుత ధరలు, భవిష్యత్తు ధరలపై అంచనాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషించి ధరలు నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని రైతు బజార్లు, హోల్ సేల్, రిటైల్ షాపులను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి, నిత్యావసర వస్తువుల ధరలు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏదైనా వస్తువు ధర ఒక్కసారిగా పెరిగితే యుద్ధప్రాతిపదికన స్పందించి, వినియోగదారులకు ఇబ్బంది లేకుండా మార్కెటింగ్ జోక్యంతో ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం నిత్యావస సరుకుల ధరలు స్థిరంగా ఉన్నాయని, అయితే పచ్చి శనగపప్పు ధర విషయంలో కొద్దిగా పెరిగినట్లు గమనించి దాల్ మిల్లర్లు, వర్తకులకు ధర తగ్గింపు పై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పచ్చి శనగపప్పుకు ప్రత్యామ్నాయంగా బఠానీలను కూడా వినియోగించవచ్చునని తెలియజేయాలన్నారు. టమాటా ధరలు గత వారంతో పోలిస్తే కొంత పెరిగినట్లు గుర్తించామని, చిత్తూరు జిల్లాలో టమాటా పంట చివరి దశలో ఉండడం, తమిళనాడు వ్యాపారస్తులు చిత్తూరు మార్కెట్లో టమాటాలను కొనుగోలు చేయడం వల్ల ధరలు కొద్దిగా పెరిగినట్లు అధికారులు జాయింట్ కలెక్టర్కు వివరించారు. టమాట ధరలు పెరిగినట్లయితే చిత్తూరు జిల్లా నుండి కొనుగోలు చేసి రైతు బజార్ల ద్వారా తక్కువ ధరకు వినియోగదారులకు అందించాలని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్వో ఎ.పాపారావు, జిల్లా అగ్రిట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారి బి. రాజాబాబు, జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, రైసు మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ ఉద్యాన శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం 5వేల ఆర్థికసాయం

**హనుమాన్ జంక్షన్, జూలై 24 ( మనం న్యూస్):** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ హనుమాన్ జంక్షన్ కార్యాలయంలో హనుమాన్ నగర్ నివాసి తిరుమలశెట్టి బ్రహ్మేశ్వర రావు కుమారుడు కార్తీక్ కు ఇటీవల యాక్సిడెంట్ జరిగింది. అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ హనుమాన్ జంక్షన్ శాఖ 5,000 వేల రూపాయలు ఆర్థిక సహకారం గురువారం ఉదయం అందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ బాణాల నరసింహారావు, సెక్రెటరీ పాబోలు గణేష్ బాబు, ట్రెజరర్ గంటా ఇందిరాదేవి, వేగిరెడ్డి సూర్యనారాయణ, మరిదు వెంకటస్వామి , వడ్డి రాజేశ్వరరావు, గంటా సత్యన్నారాయణ, బెజవాడ శ్రీరామ మూర్తి, కూరేళ్ళ సుబ్బాచారి ,చెక్కా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.






## వినియోగదారుల సేవేమా లక్ష్యం

- ఐడీబీఐ బ్యాంక్ జోనల్ మేనేజర్ జానకీ రామన్

**ఉయ్యూరు,జులై 24 (మనం న్యూస్):** బ్యాంక్ ఖాతాదారుల సేవలనుసత్వరమే అందించడం తమ ప్రధాన లక్ష్యమని ఐడీబీఐ జోనల్మేనేజర్ ఎమ్ జానకీరామ్ అన్నారు. గురువారం నాడు ఉయ్యూరు ఐడీబీఐ బ్రాంచిని సందర్శించారు. ఖాతాదారులు, డిపాజిట్లదారులతో సమావేశాన్ని నిర్వహించి బ్రాంచ్ పనితీరు, ఖాతాదారులకు కావలసిన సేవలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో వ్యవసాయదారులకు సేవలనుక్రాప్ లోన్లనుఏర్పాటు చేస్తామని, ట్రేడింగ్ లోన్లనుఅమలు చేయనున్నామని తెలిపారు. ఖాతాదారులను అయనసత్కరించారు.ఈ కార్యక్రమంలో ఐడీబీఐ రీజనల్ మేనేజర్ ఆర్ సాయికృష్ణ , బ్రాంచ్ మేనేజర్ కె అనుదీప్ , జాగృతి కోపరేటివ్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో గోరింటాకు పండగ



**జగ్గయ్యపేట, జులై 24 మనం న్యూస్:** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని జగ్గయ్యపేట మండలం గండ్రాయి గ్రామంలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల గండ్రాయి మెయిన్ నందు గోరింటాకు పండుగను నిర్వహించారు. పాఠశాల లోని 1నుండి 5 తరగతుల ఆడపిల్లలు ,మహిళా ఉపాద్యాయులు, వంట ఏజెన్సీవారు ,ఆయా ,మరియు ఆశా వర్కర్ ఈ కార్యక్రమంలో భాగస్వాములై చేతులకు గోరింటాకు ను అలంకరించు కున్నారు.ఈ సందర్భంగా ప్రదానోపాద్యాయులు నేలవెల్లి. రమేష్ బాబు ఆషాఢ మాసం యొక్క విశిష్టతను, ఈ నెలలో చేతులకు గోరింటాకు పెట్టుకోవటం వలన కలగే శుభ ఫలితాలను వివరించారు. ఉపాధ్యాయులు సుబ్బారావు, దేవదానం, పద్మావతమ్మ, ముక్తేశ్వరావు, ఆశా వర్కర్ శివమ్మ , వంట ఏజెన్సీ వారు, మరియు ఆయా లు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయం



- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, జూలై 24 మనం న్యూస్:** కిసాన్ డ్రోన్ పథకం క్రింద రూ.9,80, వేలు విలువగల డ్రోన్లను ఏడుగురు రైతులకు శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పంపిణీ చేశారు. గురువారం ఈ కార్యక్రమాన్ని జగ్గయ్యపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని ఆధునీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. డ్రోన్ సాంకేతికత వలన రైతులు పురుగుమందులు, ఎరువులు సమర్థవంతంగా పంటలపై ప్రయోగించగలుగుతారు. ఇది శ్రమను తగ్గించడమే కాక, సమయాన్ని ఆదా చేస్తుంది. ముఖ్యంగా చిన్న మరియు సన్నకారు రైతుల్ని సంఘాలుగా ఏర్పరిచి వారికి 80% రాయితీతో పాటు ఉచిత శిక్షణ కూడా అందించబడుతుంది అని పేర్కొన్నారు.అలాగే,డ్రోన్ల వాడకంతో వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుంది. ఖర్చులు తగ్గుతాయి. రైతులు ఆధునిక పద్ధతులను స్వీకరించాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు కట్టా నరసింహారావు , ఏడి భవాని , ఇతర టీడీపీ నాయకులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వృద్ధురాలికి వినికిడి యంత్రం అందజేత

**విజయవాడ పశ్చిమ జూలై 24 (మనం న్యూస్):** విజయవాడ లోని 53 వ డివిజన్ కొత్తపేట కు చెందిన నాగోతి సాయి మణి( 72 ) కు ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో తో కలిసి భవానిపురం లోని ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కేంద్ర సామాజిక న్యాయ శాఖ, మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ పథకం ద్వారా వికలాంగులకు, వినికిడి సమస్యలు ఉన్నవారికి ఉపకరణాలను అందజేస్తున్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని వికలాంగులను గుర్తించి వారికి పరికరాలు అందేలా ఎన్డీఏ కూటమి నేతలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. టీడీపీ నాయకులు దీటి ప్రభుదాస్ నాగోతి సాయి మణి కు వినికిడి యంత్రం అందజేయాలని ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేశారు.కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తుందని ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని అడ్డూరి శ్రీరామ్ తెలిపారు. వినికిడి సమస్యతో బాధపడుతున్న నాగోతి సాయి మణి కు వినికిడి యంత్రం బహూకరించడంతో ఆవిడ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే సుజనా చౌదరి కు కృతజ్ఞతలు తెలిపింది.. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు పులి చేరి రమేష్, అవ్వారు బుల్లబ్బాయి, పచ్చి పులుసు శివప్రసాద్,యలకల అనిల్, తమ్మిన శ్రీను సుజనా మిత్రా కోఆర్డినేటర్లు సప్పా శ్రీనివాస్, కొల్లి దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.



# లంక లితీష్ ఆధ్వర్యంలో 97 బూత్ లో ఇంటింటికి ప్రచారం

**మైలవరం, జులై 24 మనం న్యూస్:** పేదల అభ్యున్నతి, రాష్ట్ర అభివృద్ధికై ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు నిరంతరం పనిచేస్తున్నారని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ అన్నారు. స్థానిక డైనమిక్ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పెద్ద హరిజనవాడ లోని 97బూత్ లలో ఇంటింటికి తిరుగుతూ టీడీపి నాయకులు ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న చేయబోయే సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు నేతలు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కవిదాసుకి ఘనంగా సన్మానం

**విజయవాడ తూర్పు జూలై 24 (మనం న్యూస్):** విజయవాడ లయోల కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో మహాకవి గుర్రం జాషువా 54 వ వర్ధంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆశుకవి, రచయిత. వ్యాఖ్యాత కవిదాస్ జాషువా సాహిత్యం సామాజిక స్పృహ అనే అంశాన్ని గూర్చి ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులకు విపులంగా వివరించడం జరిగింది. సమాజంలో వాడిపోతున్న మానవతను తన సాహిత్యం ద్వారా చిగురింపజేసిన అక్షర తోటమాలి, అస్పృశ్యతనే చీకట్లు తొలగించి వెలుగులు పంచిన క్రాంతదర్శి జాషువా అని ఆయన అక్షరాలు భవిష్యత్ తరాలకు దారి చూపే విజ్ఞాన దీపాలు అని చెప్పారు. ప్రసంగం అనంతరం తెలుగు అధ్యాపకులు కోలా శేఖర్ , కృష్ణాజిల్లా విశ్రాంత కలెక్టర్ ఇంతియాజ్ చేతుల మీదగా కవిదాసుని ఘనంగా సన్మానించారు.




# సీఎంఆర్ఎఫ్ పేదల పెన్నిధి

- ఎమ్మెల్యే బొండా ఉమా



**విజయవాడ సెంట్రల్ జూలై 24 (మనం న్యూస్):** గురువారం సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయనిది నిరుపేదలకు అత్యవసర సమయాల్లో ఆసరాగా నిలుస్తోంది అని నియోజకవర్గం లోని 60వ డివిజన్ వాంబే కాలనీ కు చెందిన పలువురికి 1లక్ష 32వేల రూపాయలు విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొండాఉమ మాట్లాడుతూఅత్యవసర పరిస్థితుల్లో ఉండి వైద్యం చేయించుకోలేని వారికిచేయూతనిస్తూ ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ప్రతిరోజు కూడా ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారులకు పారదర్శకంగా ఎటువంటి అవినీతి జరగకుండా అందిస్తున్నామనిఅనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వంప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి వర్యులు నారాచంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు కి సెంట్రల్ ఎమ్మెల్యేబొండా ఉమామహేశ్వరరావు తెలుగుదేశం ప్రభుత్వానికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘంటా కృష్ణమోహన్ డివిజన్ అధ్యక్షులు బేవర సూరి, ప్రధాన కార్యదర్శి కంచేటి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# కోటా శ్రీనివాసరావుకు మచిలీపట్నం సాంస్కృతిక స్వచ్ఛంద సంస్థల నివాళులు



**మచిలీపట్నం, జూలై 24(మనం న్యూస్):** మనం మరువలేని మహానటుడు నవ రసాలను అద్భుతంగా ప్రదర్శించగల విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు అని సాహితీ మిత్రుల సంస్థ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. మచిలీపట్నం భావతరంగిణి ఆధ్వర్యంలో స్థానిక చిత్రకళా సంసద్ భవనంలో గురువారం సాయంత్రం కోట శ్రీనివాసరావు సంస్మరణ సభ జరిగింది. బాలాజీ అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ తెలుగు కన్నడ తమిళ హిందీ మలయాళం భాషల్లో750 చిత్రాలలో నటించి అనేక అవార్డులు, పద్మశ్రీ బిరుదు అందుకున్నారన్నారు. సినీ రంగంతో పాటు శాసనసభ్యులుగా రాజకీయ రంగంలో కూడా మంచి సేవలు అందించారనీ బాలాజీ అన్నారు. నట జీవితంలోను రాజకీయ జీవితంలోను నిజాయితీగా పనిచేసిన కోటకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇవ్వడం సముజతమని బాలాజీ అన్నారు. సామాజిక సేవా కార్యకర్త పి.వీ. ఫణికుమార్ మాట్లాడుతూ కోట గొప్ప నటుడే కాదు గొప్ప రాజకీయ నాయకుడు మాత్రమే కాదు వాటిని మించిన గొప్ప మానవతావాది అని అన్నారు. ఆయన మరణం ప్రతి ఒక్కరిని బాధించిందని అన్నారు. బావ తరంగిణి అధ్యక్షులు భవిష్య మాట్లాడుతూ కోట శ్రీనివాసరావు సినీ చరిత్రలో తనకంటూ పేజీ ఏర్పాటు చేసుకున్నారని ఆయన మరణం సినీ లోకానికి తీరని లోటు అని అన్నారు. ప్రాణం ఖరీదు తో తన సినీ ప్రస్తావాన్ని ప్రారంభించిన కోట శ్రీనివాసరావు ప్రతిఘటన సినిమాలోని పాత్రతో తనదైన శైలిని తన ప్రతిభను నిరూపణ చేశారని టీవీ యాంకర్ పి. శాంతి అన్నారు. భారతీయ జనతా పార్టీలో విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యునిగా పనిచేసిన కోట శ్రీనివాసరావు నేటి యువతరానికి ఆదర్శప్రాయం అని జనజీవన స్రవంతిలో కలిసిన మహనీయుడు కోట అని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు పంతం గజేంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో దూళిపాల శ్రీరామ్ చంద్ర మూర్తి, ఐటిఐ కాలేజీ కరస్పాండెంట్ కొత్తగుండు రమేష్, వెనిగళ్ళ ఉమామహేశ్వరరావు, జె. శేఖర్, అంబడిపూడి నాగలక్ష్మి, సూరి శెట్టి హరికృష్ణ తదితరులు కోట శ్రీనివాసరావు గొప్పతనం గురించి మాట్లాడారు. కోట శ్రీనివాసరావు కాంశ్య విగ్రహాన్ని కృష్ణాజిల్లా కంకిపాడు మెయిన్ రోడ్డుపై ఏర్పాటు చేయాలని వక్తలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# సూపర్ పాలన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, జూలై 24, (మనం న్యూస్):** పరాస్ పేట నందు 35, 37వ డివిజన్లో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం లో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం ఏ విధంగా అమలు చేస్తుందో ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చెరువ మంత్రి తెలిపారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం అత్యంత విజయవంతంగా కొనసాగుతోందన్నారు.ప్రభుత్వ పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలపై ప్రజలిచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.ఉచిత గ్యాస్, తల్లికి వందనం పథకాలను పకడ్బందీగా అమలు చేశాం. ఆగస్టు నుండి ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ పథకాన్ని త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు.యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని పారిశ్రామిక ప్రగతి ద్వారా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ప్రజలకు ఏమి చేశారని సుపరిపాలన అంటూ ఊరూరా ప్రచారం

- వైయస్సార్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు



**జగ్గయ్యపేట, జూలై 24 మనం న్యూస్:** సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ సుపరిపాలన కార్యక్రమం నిర్వహించే నైతిక హక్కు ఎక్కడుంది అంటూ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ప్రశ్నించారు. జగ్గయ్యపేట మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం గురువారం సాయంత్రం నిర్వహించారు. జగ్గయ్యపేట మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోని గుర్తుకు తెస్తూ... నాలుగో విడతలో భాగంగా గ్రామస్థాయిలో కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొని కార్యకర్తలకు చంద్రబాబు చేసిన మోసాన్ని ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలకు, నాయకులకు ఏ ఇబ్బంది జరిగినా తోడుగా నిలుస్తానన్నారు. ఏ గ్రామమంలోనైనా మన పార్టీ వారు ఇబ్బందిపడితే మనమందరం ఏకమవుదామన్నారు.అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. అందరమూ కలసి కట్టుగా,తోడుగా,ఒక కుటుంభంలా ఉండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుని గెలుపే ధ్యేయంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. చంద్రబాబు హయాంలో చెప్పుకునేందుకు శాశ్వత అభివృద్ధి పథకం ఒక్కటైనా ఉందా? అని ప్రశ్నించారు. వైఎస్ఆర్ సిపి పోరాటాలతోనే కూటమి ప్రభుత్వం తల్లికి వందనంను అమలు చేసిందన్నారు. జగన్ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయ్యాయని, ప్రభుత్వ పాఠశాలలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. చంద్రబాబు పాలనలో పంటలకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. ఈ దుష్ట పాలనను సాగనంపేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. కూటమి పాలనలో ఉపాధి పథకంలోనూ, ఇసుక, మట్టి తరలింపులలో ఘోర అక్రమాలు జరుగుచున్నాయన్నారు. రెడ్ బుక్ పేరుతో అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని గ్రామంలో విజయవంతం చేసి తక్కెలపాడును మండలంలో ఆదర్శంగా నిలుపుదామన్నారు, కార్యకర్తలు, నాయకుల సమిష్టి కృషితో పార్టీని బలోపేతం చేసుకుందామన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో ఇప్పటికే తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు అక్రమంటూ ఖండించారు. ఎటువంటి ఆధారాలు లేకున్నా లిక్కర్ కేసులో ఎంపీ మిథున్ ను అరెస్ట్ చేశారన్నారు. ప్రజల్లోకి చంద్రబాబు మోసాల మ్యానిఫెస్టోను తీసుకెళ్లాలి. హామీల అమలులో విఫలమైన కూటమి ప్రభుత్వం, నమ్మించి మోసాగించడం చంద్రబాబు నైజం.జగనన్న రాజ్యం మళ్లీ వస్తేనే పేదల కష్టాలు తీరుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృధ్వి రాజ్, జిల్లా యువజన కార్యదర్శి బజారు సాయి, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు జవ్వాజి నరసింహారావు, మండల కార్యవర్గ సభ్యులు గడ్డం రామకృష్ణ, మాజీ సర్పంచ్ ముత్యాలు, సర్పంచ్ పానుగంటి లక్ష్మీ త్రివేణి - బ్రహ్మనాయుడు, నాయ్యవాది ఓర్సు రాజు, నియోజకవర్గ ఆర్.టి.ఐ విభాగా అధ్యక్షులు కుంచపు మోషి, రాయల నరసింహారావు, కార్యకర్తలు అభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

